

- 'మా అమ్మయితే మా నాన్న ఏది చెప్తే అది మారు మాట్లాడకుండా చేసి పెట్టేది.. నీ లాగా కాదు!'
- 'నేను మీ నాన్న టైప్ దార్లింగ్.. నాకు మాట లతో ఆర్డర్లు వేయడమే కాని ఇంకొకరి మాట లను చేతలుగా మార్చడం రాదు మరి!'

ముఖాముఖి

జిందగీ

colors of telangana

అవినాశ్... నాశనం లేనిది!

పట్టుదలతో సాధనలో పెడితే జ్ఞానం కూడా అంతే...
నలుగురికి పంచినా కొద్ది పెలిగే సొత్తు
పేరుకు తగ్గట్టుగానే అవినాశ్ జ్ఞానానికి అంతం లేదు
అందుకే దేశంలోనే అత్యంత చిన్నవయసులో
సీఏ, సీఎస్, ఐసీడబ్ల్యూఏ పూర్తి చేసిన
ఏకైక వ్యక్తిగా నిలిచాడు
అది లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ పరిశీలనలో
ఉండటం ఒక ఎత్తైతే
ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన వ్యక్తి
ఒక ప్రయివేటు లెక్కల ఉపాధ్యాయుడి కొడుకు
అర్థశాస్త్ర కళాశాలనే స్థాపించడం మరో ఎత్తు
ఆ ఎదుగుదలకు సోపానాలేంటో తెలిపే
అవినాశ్ ముచ్చట్లే ఇవాళ్టి ముల్‌ఖాత్!

లెక్క తెలిసిన మనిషి

వరంగల్ జిల్లా తొర్రూరు దగ్గరి కుమ్మరికుంట్లకు చెందిన ఖ్రూమ్రే వర సోమలింగం, భవానీల పెద్ద కొడుకు అవినాశ్. ప్రయివేటు లెక్కల టీచర్ అయిన సోమలింగానికి చదువు ప్రాధాన్యం బాగా తెలుసు. అందుకే.. తెలివితేటలను మించిన ఆస్తి లేదని నమ్మాడు. తన బిడ్డలకు అదే నేర్పించాడు. ఆయనకు వేల జీతం లేదు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం గడవడమే కష్టంగా ఉండేది. అయినా ముగ్గురు పిల్లలకు కష్టం తెలియనివ్వలేదు. ఆ కష్టం తెలియకనే పదో తరగతి వరకు అవినాశ్ సగటు విద్యార్థే! బాగా చదివితే ఎంత కష్టమైనా సరే ఇష్టంగా ఇంకా చదివించొచ్చు. కానీ నలుగురిలో నారాయణలా మిగిలిపోతే ఎలా? ప్రయోజకుడవుతాడనుకున్న కొడుకు ఇలా సగటు విద్యార్థి కావడం తండ్రిని కలవరపెట్టింది. పదో తరగతికి తగ్గ ఉద్యోగం చేయిస్తే తనకు చేదోడువాదోడుగా అయినా నిలుస్తాడనుకున్నాడు. ఆర్ఆర్‌బీ ఎంట్రన్స్ రాయించాడు. ఇక్కడ అవినాశ్ లెక్కతప్పలేదు. ఎంట్రన్స్ పాసయ్యాడు. కానీ ఏదో కారణాల వల్ల ఇంటర్వ్యూ పోయింది. అది పోవడమే మంచి దయింది. ఉపాధ్యాయురాలయిన తండ్రి తనను చదివించకుండా ఉద్యోగం ఎందుకు చేయించాలనుకున్నాడో అవినాశ్‌కి తరువాత అర్థం అయింది. తన తప్పు తెలుసుకుని తండ్రి ముందు నిలబడ్డాడు. మిగిలిన సబ్జెక్టుల సంగతి ఎలా ఉన్నా... మ్యాథ్స్ బాగా చేస్తాడు కాబట్టి ఎంఈసీ తీసుకోమని సూచించాడు తండ్రి అవినాశ్‌కి. అలాగే చేశాడు. అయితే ఆడుతూ పాడుతూ కాకుండా ఇష్టంగా చదివాడు. ఆ ఇష్టమే అతడిని ఎంఈసీలో స్టేట్ ఫోర్త్ ర్యాంక్ వచ్చేలా చేసింది. అదే అతనికి 'ప్రతిభా' అవార్డును తెచ్చి పెట్టింది. ఆ అవార్డు ద్వారా వచ్చిన ప్రైజ్ మనీ అతని ఉన్నత చదువుకు ఓ సోపానమయ్యింది.

అకౌంటెన్సీ వైపు...

ఎంఈసీలో సెకండ్ ఇయర్‌లో ఉండగానే అవినాశ్ అడుగులు సీఎస్ వైపు వేయించాడు తండ్రి. ఆయన ఆశలకు అనుగుణంగా ఎంఈసీ ఫస్ట్ కాగానే బీకాం చదువుతూనే సీఎస్‌లో జాయినయ్యాడు అవినాశ్. అయితే దాంతోపాటు సీఏ, ఐ సీడబ్ల్యూఏ కూడా చదవాలన్నది అతని కోరిక. అదే తండ్రి ముందుంచాడు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఒకేసారి కష్టమని నెప్పి... ఒక్కొక్కటిగా పూర్తి చేయమని సలహా ఇచ్చాడు తండ్రి. బాధను అర్థం చేసుకున్న అవినాశ్... ఫ్రెండ్స్ దగ్గర అప్పు తీసుకుని మరీ ఫీజు కట్టాడు. ఒకసారి రెండు పడవల మీద ప్రయాణమే కష్టం. కానీ అవినాశ్‌కి బీకాం, సీఎస్, సీఏ, ఐసీడబ్ల్యూఏ ఇలా నాలుగు పడవల ప్రయాణం ఇంకా కష్టం. అయినా ఎక్కడా తడబడలేదు. అర్థశాస్త్రం చదువు బట్టీ కొడితే వచ్చేది కాదు... అర్థం చేసుకుంటూ చదవాలి. ఆర్థిక ఇబ్బందులు చాలా మందిని కుంగిపోయేలా చేస్తాయి. కానీ అతనికి వరం అయ్యాయి. కష్టమైనా ఇష్టంగా చదివాడు. చదువుకోవడానికి ఉదయం సరైన సమయం. అందుకే తొందరగా పడుకుని తెల్లవారుజామున రెండు గంటలకే లేచేవాడు. ఎనిమిది గంటల వరకు చదువుతూనే ఉండేవాడు. ఆ తరువాత కాలేజీ. మధ్యాహ్నం మూడు గంటల నుంచి తండ్రికి ఆర్థిక సాయంగా ఉండటం కోసం పార్ట్‌టైం జాబ్‌గా చిన్న చిన్న దుకాణాల్లో లెక్కలు రాసేవాడు. కాలేజీ లేని రోజుల్లో ఉదయం ఇంట్లో చదువుకోవడం, సైకిల్‌పై తొమ్మిదిగంటలలల్లా గాంధీ పార్క్ చేరుకోవడం, అక్కడ రెండు గంటల వరకు చదవడం... మళ్లీ సాయంత్రం ఉద్యోగం. ఇలా 18 ఏళ్లకే కామర్స్‌లో తన కెరీర్ మొదలు పెట్టాడు.

సాధించిన విజయాలు

- కాస్టింగ్ పేపర్ (ఐసీఏఐ) ఆలిండియా ఫస్ట్ ర్యాంక్
- ఐసీడబ్ల్యూఏ ఇంటర్మీడియెట్ ఎగ్జామినేషన్ ఆలిండియా 8వ ర్యాంక్
- ఐసీడబ్ల్యూఏ ఫైనల్ ఎగ్జామినేషన్‌లో ఆలిండియా 8వ ర్యాంక్
- సీఎస్ ఫైనల్ ఎగ్జామినేషన్‌లో గోల్డ్‌మెడల్
- ఎంకామ్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్
- బీకామ్‌లో ఆంధ్రా యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ (తండ్రి ఉద్యోగరీత్యా కాకినాడలో ఉన్నప్పుడు)
- ఎంఈసీలో స్టేట్ థర్డ్ ర్యాంక్, ప్రతిభ అవార్డు

ఎగ్జామ్స్ టైమ్‌లో ఒక నెల పూర్తిగా సెలవుపెట్టి మరీ చదివేవాడు. నాలుగేళ్లలో బీకామ్‌తోపాటు సీఎస్, సీఏ, ఐసీడబ్ల్యూఏ పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. అత్యంత చిన్నవయసులో సీఎస్, సీఏ, ఐసీడబ్ల్యూఏ పూర్తి చేసి దేశంలోనే మొదటి వ్యక్తిగా నిలిచానని అప్పుడు అవినాశ్‌కి కూడా తెలియదు. 2005లో మూడు స్టిపెండియరీలు ఆయన చేతికొచ్చాయి. తండ్రి కళలో ఆశ్చర్యం. తాను కేవలం సీఎస్ చదివేయడం మాత్రమే దబ్బు ఇచ్చాయి... కానీ కొడుకు మూడు డిగ్రీలు తీసుకొచ్చి చేతిలో పెట్టాడు. తరువాత ఉస్మానియా యూనివర్సిటీలో ఎంకాం ఫస్ట్ చేశాడు అవినాశ్.

పదేళ్ల కెరీర్...

చదువు పూర్తవడంతోనే 'ప్రైజ్‌వాటర్‌హౌస్‌కూపర్స్' అనే యూకే బేస్డ్ మల్టీనేషనల్ కంపెనీలో మొదటి ఉద్యోగం. ఆ తరువాత మరో సాఫ్ట్‌వేర్ కంపెనీలో... పిమ్మట టాటా ఇండస్ట్రీస్‌లో అలా పదేళ్ల తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగించాడు. కానీ ఎక్కడో అసంతృప్తి. ఎందుకు అంటే..? 'ఎకౌంట్ ఎగ్జిక్యూటివ్ నుంచి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌ఓ)గా పనిచేసిన పదేళ్లలో దాదాపు మూడువేల మంది కామర్స్ స్టూడెంట్స్(బీకాం, సీఏ, ఎంబీఏ)ను ఇంటర్వ్యూ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో ఒకరిద్దరు మినహా మిగిలిన వాళ్లకు సబ్జెక్ట్ నాలెడ్జ్ ఉంటే సాఫ్ట్ స్కిల్స్ ఉండటం లేదు. కొంతమందికి కమ్యూనికేషన్ స్కిల్స్ ఖత రాష్ట్రీగా ఉంటాయి. సబ్జెక్ట్ పట్ల అవగాహన ఉండదు. కానీ ఈ రంగంలో ఉండాలంటే ఈ రెండూ సమపాళ్లలో ఉండాలి. అసలు మన విద్యా విధానంలోనే సమస్య ఉంది. మిషకికి కావాల్సినవి ఒకరకంగా ఉంటే... మన అకడమిక్ బెట్‌పుట్ మరో రకంగా ఉంది. రాత్రి చదివి పొద్దున పరీక్ష రాసే విద్యా విధానం కాకుండా, ఆ రెండింటికీ వారధి కావాలనిపించింది' అంటాడు అవినాశ్.

అమ్మ కోరుకునే ఆనందం.. నాన్న కోరుకునే జీవితం...

ఆ వంతెన నిర్మించడం కోసం ఓ విద్యాసంస్థను ఏర్పాటు చేయాలనుకున్నాడు. ఆయన ఈ ఆలోచనలో ఉండగానే తండ్రి కన్నుమూశాడు. ఏటా లక్షల రూపాయలు వచ్చే ఛత్యోగాన్ని వదులుకున్నాడు అవినాశ్. తన ఆశయం, తండ్రి కలల సౌధం అయిన కళాశాల 'అవినాశ్ కాలేజ్ ఆఫ్ కామర్స్'ను స్థాపించాడు. పూర్తిగా కామర్స్ గ్రూపులతో జూనియర్, డిగ్రీ కాలేజ్ ఇది. అదనంగా సీఏ కోచింగ్ కూడా ఇస్తుంది. ఇన్‌స్టిట్యూట్స్ అంతా ఆయా రంగాల్లో నిష్ణాతులైన తన స్నేహితులు, గతంలో తను పనిచేసిన సంస్థల్లో సహోద్యోగులే. ఆర్థికంగా బలంగా ఉంటే ఏ ఆటుపు వేసినా సమస్య ఉండదు. కానీ మంచి చేతనంతో కూడిన జీవితం, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో కెరీర్ పూర్తిగా మార్చుకోవడం... తల్లి భవాని ఏమనుకుంటుందో అనుకున్నాడు అవినాశ్. కానీ కాలేజీ విషయం చెప్పగానే ఆమె 'మీ డాడీ ఉండి ఉంటే సంతోషించేవారు. ఆయన ఆశయం నీ ద్వారా నెరవేరుతుందన్నందుకు సంతోషం. ఏ పని చేసినా నలుగురికి ఉపయోగపడేట్టుగా చేస్తే చాలు!' అంది. వెన్నంటి ప్రోత్సహించింది. ఆ ప్రోత్సాహంతోనే 'అమ్మ కోరుకునే ఆనందం... నాన్న కోరుకునే జీవితం' అనే ట్యాగ్‌లైన్‌తో తన కళాశాలను ప్రారంభించాడు. సీఏలో చేర్పిస్తాం అంటూ పిల్లలను తీసుకొని వచ్చిన తల్లిదండ్రులకు, చదువుకోవాలనుకుంటున్న పిల్లలకు... ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇస్తాడు అవినాశ్. వాళ్లకు ఇష్టమైన కోర్సులోనే జాయినవ్వమని సలహా ఇస్తాడు. ఎందుకంటే... 'ఏదో తల్లిదండ్రుల ఇష్టమని నెప్పి నా కాలేజీలో చేర్పు కుంటే కేవలం నాకో విద్యార్థి దొరుకుతాడు. కానీ ఇష్టం లేకుండా చదివిన ఆ పిల్లలు భవిష్యత్ పాడయిపోతుంది' అని చెబుతాడు అవినాశ్.

కట్ట కవిత

ఫొటో: కంది నర్సీ

దంతాలతో ఫ్యాషన్!



మార్కెట్‌లో ఏ కొత్త ఫ్యాషన్ వచ్చినా అది ట్రెండ్‌గా మారిపోవడం సహజం. పాత మోడల్ కొన్ని మెరుగులు దిద్దుకొని కొత్త రూపును సంతరించుకోవడమూ చూస్తూనే ఉన్నాం. కానీ కనివిని ఎరగని రీతిలో.. అసలు పీటిని ఇలా కూడా ఉపయోగించొచ్చా? అన్న రీతిలో తయారు చేశాడో డిజైనర్. దంతాలతో సరికొత్త ప్రయోగమే చేశాడు. ఇప్పటిదాకా పళ్ళు ఊడిపోతే కట్టుడు పళ్ళు పెడతారనే తెలుసు! కానీ లాస్ ఏంజిల్స్‌కి చెందిన బేసిల్ అనే వ్యక్తి కట్టుడు పళ్ళతో స్పెషల్ జ్యువెలరీని తయారు చేస్తున్నాడు. బ్రాస్లెట్లు, దువ్వెన లని తయారు చేసి ఓ వెబ్‌సైట్‌లో అమ్మకానికి పెట్టాడు. ఈ సరికొత్త జ్యువెలరీ నచ్చిందేమో అందరూ వేలంవెర్రిగా కొనేస్తున్నారు కూడా. కాకపోతే ఒక్క విషయం ఆ జ్యువెలరీ రంగు మారినట్లు అనిపిస్తే వెంటనే పేస్ట్, బ్రష్ వేసి ఆ దంతాలను తోమేస్తే మళ్ళీ కొత్తగా మెరిసిపోతాయనే సలహాను కూడా ఆ సైట్‌లో పాందుపరిచాడట బేసిల్. ఇక పీటి ధర 2 వేల నుంచి 10 వేల రూపాయలు వరకు ఉంది. ఏదైతేనేం.. కొత్త ట్రెండ్ పాాప్ అవ్వాలనుకునేవాళ్ళకు ఆ ధర పెద్ద లెక్క కాదనుకుంటా!



రోడ్డు పక్కనే ఇల్లుంటే..

చక్కని ఇల్లు.. అదీ సెంటర్‌లో ఉంటే.. అంతకన్నా ఏం కావాలి? కాకపోతే రోడ్డు పక్కన ఇల్లుంటే మాత్రం తప్పులు తప్పవు. చాలామంది రోడ్డును ఆనుకొని ఇల్లు కొనుక్కోవాలి అనుకుంటుంటారు. ఎందుకంటే.. చక్కగా ఇలా ఇల్లు దిగగానే రోడ్డు మీదకు,



రోడ్డు మీద బస్సు దిగగానే ఇంట్లోకి వెళ్లిపోవచ్చు కదా అని! అలా కాలు కదపకుండా పనులను చక్కబెట్టుకోవచ్చు కూడా! అయితే రోడ్డు పక్కనే నివాసం ఉంటే ముప్పు తప్పదట. రోడ్డుపై వచ్చి పోయే వాహనాల శబ్దాలు, అవి వదిలే పొగ వల్ల మన ఆరోగ్యానికి ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని జర్మన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వీటిపై భారీ అధ్యయనమే చేపట్టారు. శబ్ద, వాయు కాలుష్యాల వల్ల గుండెజబ్బు వచ్చే అవకాశాలు ఎక్కువట. సాధారణ స్థాయిని మించిన కాలుష్యాల మధ్య నివసిస్తున్న వారిలో 60ఏళ్ళ వయసు వారికి గుండె జబ్బులు వస్తున్నట్లుగా కూడా తేలింది. కాబట్టి ఈ కాలుష్యాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారు కాస్త జాగ్రత్త వహించడం మంచిది!

టీ, కాఫీలతో..

చాలామంది ఉదయాన్నే తేనీరు సేవిస్తుంటారు. టీ తాగనిదే పనులు ముందుకు సాగవు కొందరికి! ఇంకొందరు కమ్మని కాఫీ తాగి తమ దినకర్యలను ప్రారంభిస్తారు. టీ, కాఫీలు తాగేవారికి టీపీ వచ్చే అవకాశం తక్కువ. టీ తక్కువ తాగేవారిలో కంటే ఎక్కువ తాగేవారిలో టీపీ, నాడీ, హార్ట్‌రేట్ తక్కువ ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. రోజుకు కనీసం నాలుగు కప్పుల టీ లేదా కాఫీ తీసుకునే వారికి అసలు ఏమీ తాగని



వారి కంటే టీపీ తక్కువగా ఉందట. తేనీటిలో ఉండే కొన్ని రకాలైన పదార్థాలు రక్తనాళాలపై ప్రభావాన్ని చూపడమే ఇందుకు కారణం. అందుబట్టే టీపీ తక్కువగా ఉంటుంది. ఇక కాఫీని ప్రతిరోజూ రెండు మూడు కప్పులు తాగడం వల్ల మహిళల్లో హృద్రోగ ఛాయలు కనిపించవట. ఇంతేం.. మరి టీ, కాఫీపై యులకు ఇది శుభవార్తే! అయితే లెక్క తక్కువైనా ఫర్వాలేదు కానీ టీ, కాఫీలు మాత్రం ఎక్కువ కాకుండా చూసుకోండి..

వంట చిట్కా



పాలకూర వండేటప్పుడు.. ఆకుల రంగు మారకుండా ఉండాలంటే.. ఉడికించేటప్పుడు మూతపెట్టకుండా ఉడికించాలి. అలా చేయడం వల్ల కూర పచ్చటి రంగుతో ఉండడమే కాదు, టేస్ట్ కూడా బాగుంటుంది.

ఎక్స్‌ట్రా

తెలంగాణ ఏర్పాటు విషయం తెరమీదికి వచ్చిన నప్పుడల్లా సీమాంధ్ర.. ఒకసారి హైదరాబాదన్ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలంటుంది, ఇంకోసారి నీళ్ల గురించి నిప్పులు చెరుగుతుంది, మరోసారి తెలంగాణ ఇస్తే ఉరుకోమని ఆంధ్రా విద్యార్థులతో చిందులు తొక్కిస్తుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఎన్‌జీవోలతో సమిక్యరాగం పాడించాలని ప్రయత్నిస్తోంది! ఇవి కమువుని డిన సీమాంధ్ర కాలక్షేపం కోసం అల్లుకుంటున్న కథలేమో కానీ కమువు ముందిన తెలంగాణకు మాత్రం ఆ మంటను చల్లార్చుకునే ఆయుధం ఉద్యమం!



నింపుకో సుడోకు - 678

	4		3		8		7
				4		6	
	9	5		8			
1				5	2		
5			1				4
	2	9					3
		8			3	5	
		6					
9		6		4	7		

1. నిలువుగా, అడ్డంగా ప్రతి వరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

నింపుకో సుడోకు - 677 సమాధానం

9	8	6	2	4	7	1	3	5
5	1	2	3	8	6	4	9	7
7	4	3	9	1	5	2	6	8
8	7	5	4	3	9	6	1	2
2	6	4	8	5	1	3	7	9
3	9	1	7	6	2	5	8	4
4	2	7	6	9	3	8	5	1
6	5	9	1	2	8	7	4	3
1	3	8	5	7	4	9	2	6

వర్డ్ గేమ్ - 596



అడ్డం
1. రాక్షసే మరోలా అటు నుంచి (3)
4. సీమటపాకాయ – 6,4, 1. కాకపోతే ముందు అక్షరానికి దీర్ఘం పోయింది (3)
5. శరమే అటు నుంచి (2)
7. వాడుకనే ఇలా (3)
9. పన్ను, సుంకం కాదు (2)

నిలువు
1. తెలుగు ఇంకు (2)
2. తెలుగు అంబాసిడర్ (4)
3. రాకాసి బల్లులు ఉండే ఫేమస్ పార్క్ తలకిందులైంది (4)
6. చెమట (2)
8. సుగ్రీవుడి సోదరుడు (2)

వర్డ్ గేమ్ - 595 సమాధానం



ఇంటి చిట్కా

పుదీనా ఆకులను పేస్ట్ చేసి దాంట్లో గుడ్డులోని తెల్లసొనను కలిపి ముఖానికి పూయాలి. పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే ముఖంపై మచ్చలు, మొటిమలు మాయమవుతాయి.

ఇంటి చిట్కా

పప్పులు, ఉప్పులు వేసుకునే సీసాలు మురికిగా ఉన్నట్లయితే.. ఆలుగడ్డ తొక్కల్ని వాటిలో వేసి కాసిన్ని నీళ్ళు పోసి బాగా కలియతిప్పాలి. తర్వాత మామూలు నీటితో కడిగితే జిడ్డంతా చదిలి శుభ్రమవుతాయి.

ముత్యాల చినుకులు..

ప్రతిరోజులాగే ఆ రోజు కూడా హడావిడిగా ఆఫీసుకి బయలుదేరాను. ఆ కంగారు నాకు మామూలే! టైం అయ్యేదాకా పడుకోవడం, ఆ తర్వాత గబగబా రెడీ అవ్వడం. అలా తయారయి అడుగు బయట పెట్టానో లేదో వర్షం మొదలైంది. ముందుగానే హ్యాండ్‌బ్యాగ్‌లో గొడుగు ఉండడంతో సరిపోయింది. లేకపోతే ఆఫీసుకి తడుచుకుంటూ వెళ్ళాల్సి వచ్చేది. గొడుగు తెరిచి బస్టాప్ వైపు బయలుదేరాను. ఇంకా బస్ రాలేదు. వర్షం మాస్తే అవుతుంది తగ్గేలా లేదు. ఇంతలో ఇద్దరు స్కూలు పిల్లలు గొడుగు పట్టుకొని నా పక్కనే నిల్చున్నారు. వాళ్ళని చూస్తుంటే మా చెల్లి, తమ్ముడు గుర్తొచ్చారు. మేమూ ఆలాగే ఒక గొడుగు కింద కొట్టుకుంటూ స్కూలుకెళ్ళిన విషయాలు గుర్తొచ్చాయి.

చిన్నప్పుడు వర్షం వచ్చిందంటే.. మహాసరదా! బాగా వర్షం వచ్చిందంటే చెల్లిని స్కూలుకు పంపించేదే కాదు అమ్మ. నేను మాత్రం గొడవ చేసి మరీ వెళ్ళేదాన్ని. ఎందుకంటే.. వర్షం పడితే మా స్కూలు గ్రౌండ్‌లో మోకాళ్ల లోతు నీళ్ళు వచ్చి చేరతాయి. అందులోకి మా ఫ్రెండ్స్ గ్యాంగ్ దిగేవాళ్లం, చెయ్యి చెయ్యి పట్టుకొని ఆ నీళ్ళల్లో ఇటిదేవాళ్ళం. అది కూడా రెండు గ్రూపులు విడిపోయి. ఒక గ్రూప్ ఇంకో గ్రూప్ ఎదురు వచ్చేవాళ్లం. అలా నడుస్తుంటే సముద్రంలో నడుస్తున్నామనే ఫీలింగ్ ఉండేది. ఒకసారైతే అలా నడుస్తున్నప్పుడు ఒక ఫ్రెండు జర్రున జారిపడ్డాడు. అప్పుడు మాడాలి.. అంతా ఒకటే నవ్వులు. పాపం వాడు మాత్రం ఏడ్చేశాడు. మాటి పెంటబిల్లు, వర్షం వచ్చినప్పుడు పెంకల్లోంచి చినుకులు పూవుల రూపంలో బయటకొచ్చినట్లుగా అనిపించేది. ముత్యాల్లా రాలేవి. నేను, మా చెల్లి పందెం వేసుకొని ఎవరి దోసిలి ముందు నిండుతుందా? అని చూసేవాళ్ళం. దానిది చిన్న చేయి కాబట్టి త్వరగా నిండిపోయేది, కానీ అది సరిగా చేతులు ఉంచకపోయేది. దాంతో నీళ్ళన్నింటిని తీసి బయట ఉన్న గుంటలో వేసేశాడు. ఇక చూడాలి నాకు కోపం వచ్చి బావను బురద గుంటలో తోసేశాను. అతను కూడా నన్ను లాగి అదే గుంటలో పడేసి దొరికించాడు. ఇప్పటికీ ఆ సంఘటన గుర్తు తెచ్చి మరి నవ్విస్తుంటాడు. కానీ ఇప్పుడు ఆ మట్టిబావనవేవీ? ఎక్కడ చూసినా ఫ్లైనేజ్ కంపే! వర్షం అంటేనే చిరాకు వస్తోంది. ఇప్పుడు వర్షం మొదలైందంటే ఎప్పుడు తగ్గుతుందా అని ఎదురు చూస్తున్నాను. బీజీ లైఫ్‌లో బాల్యపు గోల్డ్ అంటూ పరిగెడుతున్నాం. అందుకేనేమో ఇప్పుడు వర్షాలంటే ఎవరికీ నచ్చడం లేదు.

– మణిప్రభ, హైదరాబాద్